నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 08 ఆగస్టు 2024 | పేజీలు 8




## ప్రాణ భయం అంటూ..

# జగన్‌వి దొంగ నాటకాలు

- సామాజిక బస్సుయాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- అధికారం కోల్పోయిన రెండు నెలలకే జగన్ ప్యాంటు తడుపుకుంటున్నాడు..
- వైసీపీ హయాంలో దళితులపై రోజుకో చోట దాడి జరిగినా.. జగన్ పట్టించుకోలేదు !



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో.. ఎంతో మంది దళితులని పొట్టన పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి.. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రాణభయంతో ప్యాంటు తడుపుకుంటున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. వైసీపీ కార్యకర్తలే ఆయన పైకి తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జోస్యం చెప్పారు. నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో కోటం రెడ్డి మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి బయట తిరగడం కంటే.. చంచల్‌గూడ జైల్లో ఉండడమే బెటర్ అంటూ కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో జరిగిన నేరాలలో 65శాతం అత్యాచారాలే ఉన్నాయని, వాటిల్లో దళితులపై జరిగిన దారుణాలే ఎక్కువ అంటూ కోటంరెడ్డి మండిపడ్డారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడిగా చిత్రీకరించి వైసీపీ నేతలు హత్య చేశారంటూ ఆయన వ్యాఖ్యానించారు. దళిత యువకుడ్ని హత్య చేసి డోర్ డెలివరీ పంపించిన ఎమ్మెల్సీ అనంతబాబుపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దళిత మహిళను అత్యాచారం చేస్తే.. నిందితులను కూడా అరెస్టు చేయలేని అసమర్ధ వ్యక్తిగా జగన్ నిలిచిపోయారని ధ్వజమెత్తారు. చిన్నాన్న హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు ఢిల్లీకి వెళ్లిన జగన్.. ఒక్క రోజైనా రాష్ట్ర ప్రయోజనాల గురించి చర్చించారా ? అంటూ ప్రశ్నించారు. ప్రతిభా భారతి, బాలయోగి వంటి

-మిగతా 2లో




# ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

- ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ
- ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** దేశం గర్వించేలా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండాను రెపరెపలాడించాలని జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో

-మిగతా 2లో












# బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు ఎంపీ వేమిరెడ్డి వినతి
- అభివృద్ధి చేస్తే జిల్లాతో పాటు రాష్టానికి ఆదాయం
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ.. నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ లేఖ అందించారు. అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యతను అందులో వివరించారు. బ్రిటిష్ హయాంలో బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు చాలా ప్రాధాన్యత ఉండేదని, దక్షిణ భారతదేశంలో ఒక చారిత్రక పాత్ర పోషించిందన్నారు. గతంలో అన్ని మౌలిక సదుపాయాలు కలిగి చిన్న ఇంగ్లండ్‌గా ప్రసిద్ధి చెందిందని వివరించారు. దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 420 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి–16కు ఆనుకుని ఉన్న బిట్రగుంటలో కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు, గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20- 45 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించారు. స్టీమ్ లోకోమోటివ్స్ ఉన్నకాలంలో బిట్రగుంట స్టేషన్ 24 గంటలూ పనిచేసేదని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని వనరులు ఉన్న బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేస్తే రైల్వేలకు మంచి ఆదాయం సమకూరడంతో పాటు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహాయ పడుతుందని వివరించారు. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు. ఇన్ని వసతులు ఉన్న బిట్రగుంట రైల్వేసెంటర్‌ను పరిశీలించి సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సరైన వ్యక్తికి సరైన పురస్కారం

**మెట్టు రామచంద్ర ప్రసాద్‌కు శ్రీ పోలూరి హనుమజ్జానకీ రామశర్మ పురస్కారం పట్ల హర్షం**

**ప్రత్యేకంగా అభినందించిన జర్నలిస్ట్ అసోసియేషన్, సాహితీ ప్రపంచం**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకు చెందిన ప్రముఖ పద్యకవి, అభినవ తిక్కనగా ప్రసిద్ధి గాంచిన మెట్టు రామచంద్ర ప్రసాద్‌ను తెలంగాణ సారస్వత పరిషత్ పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ పురస్కారానికి ఎంపిక చేయటం పట్ల నెల్లూరులోని సాహితీవేత్తలు, పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. సరైన వ్యక్తిని సరైన పురస్కారానికి ఎంపిక చేశారని వారు అభిప్రాయపడ్డారు. హనుమజ్జానకీ రామశర్మ శిష్యులుగా పట్టభద్రులైన రామచంద్ర ప్రసాద్, అదే కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షుడిగా శర్మ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోయారని, అలాంటి వ్యక్తికి ఈరోజు గురువు పేరిట ఏర్పాటైన పురస్కారాన్ని, అందునా వారి శతజయంతి ఏడాదిలో ప్రకటించటం హర్షణీయమని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెట్టు రామచంద్ర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన, ప్రత్యేక అభినందనలు తెలిపారు. మెట్టు రామచంద్ర ప్రసాద్‌కు అభినందనలు తెలియజేసిన సీనియర్ పాత్రికేయులు, నెల్లూరు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు జయప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ సారస్వత పరిషత్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో అంటే పోలూరి హనుమజ్జానకీ రామశర్మ పని చేసిన చోట పురస్కారం అందిస్తుండటం ఓ విశేషమైతే, గురువు పేరిట ఓ శిష్యుడు ఏర్పాటు చేసిన అవార్డును అదే శిష్యుడి చేతుల మీదుగా మరో శిష్యుడు అందుకుంటుండటం మరో విశేషమని పేర్కొన్నారు. అది కూడా గురువు శతజయంతి సందర్భంలో ఇది ఆయనకు అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. రామచంద్ర ప్రసాద్‌కు అభినందనలు తెలిపిన వారిలో పీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ తదితరులు ఉన్నారు. భారతదేశ పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తమ గురువు పోలూరి హనుమజ్జానకీ రామశర్మ పేరిట తెలంగాణ సారస్వత పరిషత్ నుంచి పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. ఏటా శర్మ జయంతి సందర్భంలో ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. ఈ ఏడాది శర్మ శతజయంతి ఏడాది సందర్భంగా నెల్లూరులోని టౌన్ హాల్‌లో ఆగస్టు 16న జరగనున్న శతజయంతి కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ పురస్కారాన్ని అందజేస్తుండటం విశేషం.

## మహిళ హక్కులు చట్టాలపై అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మహిళలు వారి హక్కులు, రక్షణ చట్టాలు, లైంగిక దాడులు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు తదితర విషయాలపై అనంతసాగరం మండలం సోమశిల ఎస్సై సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమశిలలోని ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అమానుష అఘాయిత్యాలు పట్ల జాగృతితో మెలగాలన్నారు. మహిళలకు అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం కల్పించేలా చట్టాలు రూపొందాయన్నారు. హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకుని దుండగులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నా రని, మొబైల్‌ఫోన్లకు వివిధ రకాల ఆసక్తి గోలిపే లింక్‌లను పంపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పలు వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పారా మెడికల్ వైద్యశాఖ, మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. లెప్రసి, టీబీ, ఎయిడ్స్, హెచ్‌ఐవి తదితర రోగాలపై అవగాహన కల్పించారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలను వివరించారు. ప్రాథమిక దశలో వ్యాధులను ఎలా గుర్తించాలి, వైద్యులను సంప్రదించి ఏ విధమైన చికిత్స సూచనలు సలహాలు పొందాలి అనే విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్, మండల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ భయం అంటూ.. జగన్‌వి దొంగ నాటకాలు

(మొదటి పేజీ తరువాయి)

దళితులను దేశం గౌరవించే అత్యుత్తమ పదవికి సిఫారసు చేసిన ఘనత చంద్రబాబుదని కోటంరెడ్డి కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టిస్తే.. దళితుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అంటూ ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, మొయిద్దీన్, జాకీర్, ఆకుల హనుమంతు రావు, వైవీ గురు, వినుకుల సుధాకర్ రాజు, మహేష్, రబ్బానీ, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా స్థానిక వీఆర్సీ మైదానం నుంచి గాంధీ బొమ్మ కూడలి వరకు స్వాతంత్ర దినోత్సవ మహోత్సవ ర్యాలీని బుధవారం ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ వరకు జరగనున్న హర్‌ఘర్ తిరంగా మహోత్సవాల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యక్రమాలను రూపొందించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తల్లిపాల విశిష్టతను తెలుసుకోవాలని, చిన్నారుల ఆరోగ్యం కోసం తల్లిపాలు ఎంత ముఖ్యమో అని ప్రజలందరిలో చైతన్య కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, జడ్పీ సిఇవో కన్నమ నాయుడు, ఆర్డీవో మలోల, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, టీపీఆర్ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన చిన్న బజార్ సీఐ కోటేశ్వరరావు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు హాజీ అబ్దుల్ అజీజ్‌ను బుధవారం హరనాథపురంలోని ఆయన నివాసంలో నెల్లూరు చిన్న బజార్ ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్నబజార్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయన అజీజ్‌ను కలిశారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ జోక్యం తగదు

**సీఐటీయూ నిరసన.. ఆగ్రహం**



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** దశాబ్దకాలంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను అకారణంగా ఎటువంటి కారణం లేకుండా రాజకీయ ఒత్తిళ్లతో తొలగించడం దుర్మార్గమని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలంలో 25 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారని ఇప్పటికే కొంతమందిని తొలగించగా మరికొందరిని రాజకీయ జోక్యంతో తొలగించేందుకు సమాయత్తం అవుతున్నడం మంచిది కాదని సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారేకొద్ది ఫీల్డ్ అసిస్టెంట్లు మారడం ఇదెక్కడి సాంప్రదాయమని మండిపడ్డారు. ఇప్పటికే తొలగించిన వారిని మరల విధుల్లోకి తీసుకోవాలని, మరికొందరిని మార్చాలని యోచిస్తున్న ఆలోచనను మానుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత టిడిపి కూడా అలాంటి ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. పద్ధతి మార్చుకోవాలని లేకుంటే సిఐటియు మండల కార్యాలయం ఎదుట ఆందోళనను తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు. ఎంపీడీవో తాజ్ మష్రూర్, ఏపీవో దయాసాగర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు పాల్గొన్నారు.


# 9న మంత్రి సత్యకుమార్ నెల్లూరు రాక

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి నెల్లూరు నగరంలో బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు చేనేత వస్తువులు కొనుగోలు చేయాలని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ 9న ఉదయం 9 గంటలకు మెడికవర్ (సింహపురి) హాస్పిటల్ దగ్గర నుంచి రిసీవ్ చేసుకుని, నేరుగా పెద్దాసుపత్రిలో 9.30 గంటలకు డయాలసిస్ కేంద్రాన్ని ఓపెన్ చేస్తారు. ఆ తరువాత 10 గంటలకు కిలారు తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో కార్యకర్తలతో సమావేశం ఉంటుందని, మధ్యాహ్నం 1 గంటకు కార్యకర్త గృహ ప్రవేశానికి హాజరవుతారు. అనంతరం పెద్ద ఆస్పత్రిలోని అధికారులతో 3 గంటలకు రివ్యూ మీటింగ్ ఉంటుందని, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఉంటారు.



ఎవరైనా సమస్యల మీద వచ్చి కలవచ్చుని, అనంతరం పెళ్లి ఫంక్షన్‌కు హాజరై 8 గంటలకు ధర్మవరం బయలుదేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, నమమి గంగి కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గడ్డం విజయ్ కుమార్, ఎర్రబోలు రాజేష్, ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, పెంచలయ్య, కోవూరు ఇంచార్జ్ ఇండ్ల రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అశోక్ నాయుడు, తిరుపతి బీజేవైఎం జిల్లా ఇన్చార్జ్ లెక్కల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు మస్తానయ్య, వీరాస్వామి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజన కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో బుధవారం నూతనంగా తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వి.సుధీర్‌ను స్థానిక పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపా రు. తహసీల్దారును శాలువాతో సన్మానించి సీట్లు అందజేసి ఆత్మకూరులో బాధ్యతలు తీసుకోవడం సంతోషదాయకమని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. తమవంతుగా విధుల నిర్వహణలో సంపూర్ణ సహకారమందిస్తామని చంద్రారెడ్డి తహసీల్దారుకు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో, మండలంలో రెవిన్యూసమస్యలను పరిశీలించి చట్టపరంగా పరిష్కార చర్యలు తీసుకోవాలని చంద్రారెడ్డి తహసీల్దారును కోరారు. తప్పకుండా పరిశీలిస్తానని, రికార్డులు, హక్కుల ఆధారంగా చర్యలు తీసుకుంటానని, అందరి సహకారంతో తాను చిత్తశుద్ధిగా విధులు నిర్వహిస్తానని సుధీర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి పల్లవోలు జయాకర్, జిల్లా తెలుగు యువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు చిన్నా, గోరీ బషీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో తల్లిపాలనే బిడ్డలకు ఇవ్వాలి : సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాల వారోత్సవాల స్ఫూర్తితో మహిళలందరూ తగిన అవగాహన కలిగి బాలింతలు తల్లిపాలనే తమ బిడ్డలకు ఇచ్చేలా అలవాటు చేసుకోవాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ కోరారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఐసీడీఎస్ సీడీపీవో పి.సునీలత పర్యవేక్షణలో నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో రామస్వామిపల్లి అంగన్‌వడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహనా ర్యాలీ, సదస్సు, శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ.. తల్లిపాలు ఎంతో విశిష్టత కలిగినవని, పుట్టిన బిడ్డలకు తల్లిపాలనే ఇవ్వాలన్న లక్ష్యంగా వారం రోజులపాటు గర్భిణీలు, బాలింతలు, మహిళలకు తగినంతగా ముమ్మరంగా అవగాహన కల్పించామన్నారు.



ఈ అవగాహనతో అందరు గర్భిణీలు తమకు పుట్టే బిడ్డలకు తమపాలనే ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉంటుందని, విటమిన్లు ఉంటాయని, ఎంతో ప్రయోజనకరమని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌కె టి.ప్రతిమ, ఏఎన్ఎం టి.ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పి కె.ప్రతి మ, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.కోటమ్మ, షేక్ పీరాబీ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డలకు తల్లిపాలు శ్రేష్టం - అందరూ పాటించడం అనివార్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డలకు తమ తల్లిపాలు అత్యంత శ్రేష్టమని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహ కలిగి పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మలు పేర్కొన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆత్మకూరు మండలంలోని వెన్నవాడలోని ఎస్‌సికాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. తల్లిపాలలో విటమిన్లు, రోగనిరోధక శక్తి ఉంటాయని, పుట్టిన బిడ్డలకు తమ తల్లులు గంటలోపే తమ పాలను ఇవ్వాలని, ఆరునెలల వరకు బిడ్డలకు తల్లిపాలనే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం ఇవ్వాలని వారు సూచించారు. తల్లులు తమ పాలను బిడ్డలకు ఇచ్చే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం పాటించరాదని వారు సూచించారు. బిడ్డలకు తల్లిపాలు అత్యంత ప్రయోజనకరమైనందునే ఈ విషయమై ముమ్మరంగా సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపమండలాధ్యక్షురాలు కంభంశెట్టి ప్రమీల, సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ,వైద్యఆరోగ్యశాఖ సిహెచ్‌వో బి.సుప్రియ, సిబ్బంది ఎం.కృష్ణారెడ్డి, జి.పద్మజ, తెలుగుదేశం



నాయకులు ఏలూరు కిరణ్‌కుమార్, రాఘవులు, డి.మాధవ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఔన్నత్యంపై విద్యార్థుల ర్యాలీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలో బుధవారం ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఆజాధికా అమృత ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా అనే నినాదంతో కార్యక్రమం చేపట్టారు.జాతీయ జెండాను ఇంటిపై ప్రతి భారతీయుడు సగర్వంగా ఎగురవేయాలని నినదించారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హెచ్ఎం లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల నిర్వహణపై శిక్షణా తరగతులు


**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో నేటి నుంచి మూడు రోజులపాటు పంచాయతీ సమగ్ర నిర్వహణపై శిక్షణ తరగతులు జరగనున్నాయి. 10వ తేదీ వరకు పంచాయితీ పాలన, విధులపై సర్పంచులకు కార్యదర్శులకు అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో తాజ్ మస్రూర్ తెలిపారు. చేపట్టాల్సిన పారిశుద్ధ్య పనులు, వీధి దీపాల ఏర్పాటు,త్రాగునీటి సమస్యల పరిష్కరణ, చెత్త సంపద కేంద్రాల నిర్వహణ తదితర విషయాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి కార్యదర్శులు సర్పంచులు తప్పక హాజరుకావాలని ఎంపీడీవో ఓ ప్రకటనగా తెలిపారు.

## చేనేత రంగాన్ని ఆదుకోవాలి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం చేనేత రంగం ప్రమాదంలో ఉందని, చేనేత రంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ నాయకులు మిడతల రమేశ్ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మిడతల రమేష్ మాట్లాడుతూ.. చేనేత రంగం ప్రమాదంలో ఉందన్నారు. కేవలం మగ్గం వేసే వారిని మాత్రమే చేనేత కార్మికులుగా ప్రభు త్వాలు గుర్తిస్తున్నాయన్నారు. వాస్తవానికి అచ్చులు అతికేవారిని, ఖండే చుట్టేవారిని, అల్లుపట్టే వారిని, ఆసు తొడిగే వారిని, అడుగులు చేసే వారిని, పల్లీలు కట్టే వారిని, రంగులు అద్దే వారిని.. వీరందరినీ చేనేత ఉప వృత్తుల వారీగా గుర్తించి ఆదుకోవాలన్నారు. చేనేత ఉప వృత్తుల వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేసి, వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఒక ఇంటిలో ఒకరికే కాకుండా వృత్తి చేసేవారికి పెన్షన్ కల్పించాలని, అప్పుడే చేనేత కుటుంబాలు ఆనందపడతాయని రమేష్ పేర్కొన్నారు.

## తహసీల్దారు సుధీర్ బాధ్యతలు స్వీకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తహసీల్దారుగా వి.సుధీర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు జిల్లాలో పనిచేసే తహసీల్దార్లం దరినీ ఇతర జిల్లాలకు, మన జిల్లాకు ఇతర జిల్లాల తహసీల్దార్లు నియ మితులు కావడం, ఈ నేపథ్యంలో ఆత్మకూరులో ఎన్నికల సమయంలో తహసీల్దారుగా విధులు నిర్వహించిన ఎస్.శివనాగిరెడ్డి ఇటీవలనే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గుంటూరు జిల్లాకు బదిలీకావడం తెల్సిందే. అప్పటి నుండి స్థానిక డిప్యూటీ తహసీల్దారు టి.రాజేష్ ఇన్‌చార్జ్ తహసీల్దారుగా వ్యవహరించారు. కాగా ఆత్మకూరు తహశిల్దారుగా వి.సుధీర్‌ను ప్రభుత్వం నియమించడంతో ఆయన బుధవారం డీటీ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది స్వాగతించారు. తనవంతుగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రజలకు సేవలందించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని సుధీర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు రాజేష్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జాతీయ చేనేత దినోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్ అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ సజ్జ వెంకట సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండ మాధవయ్య, ఉపాధ్యక్షుడు పముజుల రవి, పముజుల ప్రదీప్, ఎర్ర ధనుంజయ, వర్కింగ్ ప్రెసిడెంట్లు అజయ్ కుమార్ తాళ్ల నరసింహస్వామి మదిరి వెంకటసుబ్బయ్య, చేనేత విభాగం అధ్యక్షులు ఆశం సురేష్, పముజుల సురేష్, పముజుల హరి సజ్జ నవోదయ సీతా జయంతి గౌర బత్తిన శ్రీనివాసులు, మారెం మురళీకృష్ణ, జక్కల సురేష్ వార్త రాజేందర్ ప్రసాద్, కార్యవర్గం బుధవారం ఉదయం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కళ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తరువాత చేనేత పరిశ్రమకు అనుకూలంగా స్వదేశీ ఉద్యమానికి నాంది భారతీయ సంస్కృతికి పునాది, చేనేత వస్త్రాలను ధరిస్తాం, నేతన్నను ఆదరిస్తాం.. అనినినాదాలు హోరెత్తించారు. అనంతరం రామ్మూర్తి నగర్ నందు గల దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ కళాకారులకు సన్మానం ఏర్పాటు చేసి వారికి దుస్తులు అందజేశారు. తరువాత విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గౌరవ సలహాదారులు పముజుల నాగేశ్వరరావు, పముజుల శ్రీనివాసులు, ఎర్ర ధనుంజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మన్యం సతీష్ మాట్లాడుతూ.. చేనేత పరిశ్రమలను చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని, కావున మా చేనేతలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అముజుల శంకరయ్య మాట్లాడుతూ.. మా చేనేతలకు అందిస్తున్న నేతన్న నేస్తం పథకాన్ని కొనసాగించాలని నేతన్నలను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. అలాగే చేనేత విభాగం అధ్యక్షులు ఆశం సురేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని మన దేవాంగ చేనేతలకు అందిస్తామని తెలియజేశారు. పడవల శ్రీనివాస్, మాదన ఉదయభాస్కర్, ఆశం విజయసారథి, చప్పరం మల్లికార్జున, కన్నా బ్రహ్మయ్య, జిల్లా నలుమూలల నుంచి చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు దేవుడిచ్చిన వరం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు దేవుడిచ్చిన వరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి లక్ష్మీ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక నరసారెడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయి. అందులో భాగంగా బుధవారం 7వ తేదీ ముగింపు కార్యక్రమం వెంకటాచలం ప్రాజెక్టు పరిధిలోని సెక్టర్కల్లో జరుగుతుంది. ఈ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లికి తెలియజేశారు. పుట్టిన ప్రతి బిడ్డకి వెంటనే బిడ్డకి ముర్రుపాలు పట్టాలని ఆ పాలల్లో బిడ్డకి అవసరమైన పోషకాలు అన్ని ఉంటాయని చెప్పారు. ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏడవ నెల నుంచి తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వాలని చెప్పారు కప్పు కొలతతో మొదలుపెట్టి ఐదు కప్పుల వరకు సంవత్సరంలోపు ఇవ్వాలని చెప్పారు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు ఐదో సంవత్సరాల వరకు ఇవ్వాల్సిన టీకాలు గురించి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత మహిళ పోలీస్ విజయలక్ష్మి హెల్త్ సూపర్వైజర్, మస్తాన్ బి ఏఎన్ఎం, కిష్టమ్మ అంగనవాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, రత్నమ్మ, మణెమ్మ, వెంకట కుమారి, ఆశా కార్యకర్తలు ఉష, లక్ష్మిలు పాల్గొన్నారు.

# కాండము తొలుచు పురుగు నివారణ కీలకం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరి సాగులో పడచూపే కాండం తొలుచు పురుగు నివారణ కీలకమని మండల వ్యవసాయ అధికారి వెంకట కిష్టయ్య అన్నారు. మండల కేంద్రమైన విడవలూరు లోని పలుచోట్ల వరిసాగు పొలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్కడక్కడ వరి సాగులో కాండం తొలుచు పురుగు కనిపిస్తుందని దీని తొలి దశలోనే నివారించకపోతే దిగుబడికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీని నివారణకు ఒక లీటర్ నీటిలో రెండు గ్రాములు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ కలిపి పంటపై పిచికారి చేయటం వల్ల కాండము తొలుచు పురుగును నివారించవచ్చును అన్నారు. దీని వల్ల అధిక దిగుబడును సాధించేందుకు అవకాశం ఉందని గుర్తు చేశారు. ఇంకా ఏమైనా తెగులు సోకితే వెంటనే వ్యవసాయ అధికారులు సూచనల మేరకు మందులను పిచికారి చేయాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం : ఏపీజేయు

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో కార్యాలయంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గాదంశెట్టి శేఖర్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమం కావలిలో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఏదైనా సమస్య మీద పోరాటం చేసినప్పుడు సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని జర్నలిస్టులు ఐక్య ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, నిరంతరం జర్నలిస్టుల శ్రేయస్సు కోసం యూనియన్ పాటుపడుతుందని అన్నారు. సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే మరి కొన్ని రోజుల్లోనే నెల్లూరు జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన పాటి చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, పలువురు జర్నలిస్టులు పాల్గొని నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు జె.మార్కస్, గోవిందు, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, అరవింద్, జేమ్స్ జైరాజ్, ఎస్.కే అల్తాఫ్ తదితరులు ఉన్నారు.



# ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సమస్త, చైల్డ్ పండు ఇండియా లింక్ వర్కర్స్ సంస్థ సిబ్బంది సుప్రియ అన్నారు. మండలంలోని దంపూరు గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కువమంది ఈ వ్యాధి పట్ల అవగాహన లేకనే వ్యాధి బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. సురక్షితం కానీ సిరంజ్లు భద్రత లేని లైంగిక పరమైన చర్యల వల్ల వ్యాధి వస్తుందని తెలిపారు. వ్యాధి వచ్చినవారిపట్ల వివక్ష చూపకుండా వారికి సహాయం చేసినట్లయితే వారి జీవితకాలం పెరుగుతుందని గుర్తు చేశారు. వ్యాధి వచ్చినవారు నిరుత్సాహపడకుండా మంచి పౌష్టికాహారంతోపాటు సమయానికి మందులు తీసుకోవడంతో జీవిత కాలనీ పెంపొందించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విడవలూరు తహసిల్దార్‌గా చంద్రశేఖర్



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** సాధారణ బదిలీల్లో భాగంగా విడవలూరుకు తహసీల్దారుగా వచ్చిన చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. విడవలూరు మండలానికి రెండవ సారి తహసిల్దార్‌గా వచ్చిన చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంపై తమకు పూర్తి అవగాహన ఉందని రెవెన్యూ పరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో కలసి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్‌లోని సౌత్ మోపూర్ గ్రామంలో బండ్ల రాజేంద్రప్రసాద్ అనే ఆదర్శ రైతు చిన్న సన్నకార రైతులకు రసాయనకి ఎరువులను తగ్గించి అధిక దిగుబడి ఏ విధంగా సాధించవచ్చునని గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వరి నాట్లు యంత్రాల ద్వారా వేయించడం ద్వారా కలుపును నివారించవచ్చని పలుమార్లు ఒకే పంటను వేయడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందని పంట మార్పిడి జరిగితే అధిక దిగుబడి సాధించవచ్చునని వివరించారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 15వ తేదీన నిర్వహించబోవు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పునస్కరించుకొని బుధవారం ఉదయగిరి మండల అభివృద్ధి అధికారిణి డి.ఈశ్వరమ్మ, ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు నేతృత్వంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దళిత వాడ పాఠశాల నుంచి ఇండియన్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి మల్లికార్జున ఉదయగిరి మండలం పంచాయతీ కార్యదర్శి కరీముల్లా ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలకు పాల్పడం మంచి పద్ధతి కాదు

## మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో బుధవారం కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కావలి నియోజకవర్గం లో 125 ఎకరాలు ఆక్రమణకు ప్రభుత్వ భూమి గురైందని చెప్పడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి గెలుపు పొందడం స్వాగతిస్తున్నామని అలాగే కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపించాలని వారు కోరారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు 125 ఎకరాలు ఆక్రమించారని పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు ఉంటే సర్వే నెంబర్‌తో సహా కావలి ఆర్డిఓ ద్వారా శ్వేత పత్రం విడుదల చేయాలని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు బాగున్నారని అలాగే అమ్మిన రైతులు బాగున్నారని కానీ నష్టపోయేది కొనుగోలు చేసే పేదలేనని అలాంటి వారిని కడుపు కొట్టడం మంచి పద్ధతి కాదని తెలిపారు. గతంలో అక్రమ లేఔట్లు వేస్తుంటే మా ప్రభుత్వ హయాంలోనే నోడా లేఔట్లను ప్రోత్సహించామని తెలిపారు. ఆ క్రమంలోనే చేపట్టాలంటే మీ దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకుడు నాయుడు రాంప్రసాద్ సిరిపురం చెరువులో 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఉన్నారని ముందుగా వాటిని తొలగించాలని కోరారు. అలాగే గతంలో మీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని బాలకృష్ణారెడ్డి నగర్ పక్కనే ఉన్న లేఔట్‌లు కూడా మీదేనని వాటి పరిస్థితిని కూడా తెలపాలన్నారు. అలాగనే గతంలో మా ప్రభుత్వ హయాంలో ట్రంకు రోడ్డు విస్తరణ చేయాలని ప్రత్యేక ఇంజనీర్లతో రూపకల్పన చేసి రోడ్లు డివైడర్స్, ఫుట్పార్క్, డ్రైనేజీలు ఉండేలా రూపకల్పన చేశామని, కానీ మీ మా ప్రభుత్వంలో కొంత పండ్లు లేక నిధులు మంజూరు కాక ఆగిపోయిన మాట వాస్తవమే అన్నారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ట్రంకు రోడ్డు విస్తరణపై దృష్టి పెట్టి కావలి పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. ట్రంక్ రోడ్డు విస్తరణలో భాగంగా ముసునూరు ఎండ్ వరకు డ్రైనేజీలను నిర్మించి ఉన్నాయన్నారు. అయితే మద్దూరు వద్ద నిర్మించిన డ్రైనేజీలు అడుగుల మేరకు స్థలం వదిలేసి నిర్మిస్తున్నారని, దానివల్ల రోడ్డు విస్తరణ కుంచించకపోవడంతో పాటు మరలా వదిలిన ఆ స్థలం కబ్జాకు గురి అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. రోడ్డు కూడా విస్తరణ తగ్గిపోతుందని దాన్ని సరిచేసి యధావిధిగా డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. తుమ్మలపెంట రోడ్డును గెలిచిన మూడు రోజుల్లోనే తమ సొంత నిధులతో వేయిస్తామని చెప్పిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు చర్యలు లేవన్నారు. సొంత నిధులతో రోడ్డు వేయాలంటే ఎటువంటి పర్మిషన్లు అవసరం లేదన్నారు. అలానే మున్సిపాలిటీ ప్రభుత్వ వైద్యశాలలు ఎన్నో ఔట్సోర్సింగ్లలో, కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం బాధాకరమని వారందరూ కూడా పేదవారైనని తెలిపారు. గతంలో ఎక్కడ కూడా ఇలాంటి ఉద్యోగులను మేము తొలగించలేదని అవసరమైతే మరికొందరిని ఉద్యోగంలో పెట్టడం జరిగిందని ఇప్పుడు అలా కాకుండా వాడిని తొలగించి వారికి వారి పొట్ట కొట్టడం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు. అవసరమైన ఎడల అటువంటి ఉద్యోగులకు మేము అండగా అండగా తొలగించిన అధికారులపై కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కనుమరులపూడి నారాయణ, బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మండల కన్వీనర్ బీద రమేష్ పార్టీ సీనియర్ నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, సాయి, పరుసు మాల్యాద్రి, నాగేశ్వరమ్మ, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు సుంకు చెంగన్నచెట్టి సైక్లోన్ ఆర్ఫనేజ్ నగరపాలక ఉన్నత పాఠశాల విజిహెచ్ రోడ్డు నందు న్యాయ విజ్ఞాన సదస్సు కలిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి పిల్లలను ఉద్దేశించి పిల్లలకు మంచి ఏదో చెడు ఏదో చెప్పాల్సిన తల్లిదండ్రులే ఏ టచ్ ఎలాంటిదో ఎవరిని దగ్గరగా రానివ్వకూడదు ఎవరు ఎక్కడ తాకకూడదు చెప్పడానికి సంకోచిస్తున్నారు. ఈ ధోరణి త్వరగా వీడి పిల్లలకు మంచి ఏదో చెడు ఏదో వివరించాలి పిల్లలకు మంచి చెడు టచ్‌ల గురించి వివరించారు. పిల్లలకు మంచి స్పర్శ చెడు స్పర్శ వంటి వాటిపై అవగాహన కల్పించినారు వాటి కోసం కొన్ని చిట్కాలను కూడా సూచించారు తదుపరి పిల్లలకు భారత రాజ్యాంగం గురించి హక్కుల గురించి వివరించి తదుపరి బాల్య వివాహాల నిషేధం గురించి పిల్లలకు వివరించినారు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 సంవత్సరంలో నిషేధించి నేరంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ అరవింద్ డ్రిల్ మాస్టర్ పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 31వ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి తల్లిగారు సోమవారం కాలం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి 31వ డివిజన్లోని లాయర్స్ కాలనీలోని చెన్నారెడ్డి కృష్ణవేణమ్మ నివాసంకు చేరుకుని చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాలం చేసిన చెన్నారెడ్డి కృష్ణవేణమ్మ మరణానికి గల కారణాలను



వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డిని పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఏకొల్లు విజయరామిరెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, నాయబ్ రసూల్, కాలేజి, నారాయణరెడ్డి, సతీష్, రామయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, పి కోటేశ్వర్ రెడ్డి, పాశం శ్రీనివాస్, సీహెచ్ హరిబాబు యాదవ్, పాలకీర్తి రవికుమార్, కల్లూరు లక్ష్మీరెడ్డి స్వర్ణ ప్రసాద్, కొండేటి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# 45.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో బుధవారం తెల్లవారుజామున 45.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. వర్షం కారణంగా డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లడంతో రహదారులపై చెత్తా చెదారం పేరుకు పోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ వర్షంతో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు కొంత ఊరట నిచ్చింది. అలాగే ఉద్యానవన పంటలకు సైతం ఈ వర్షం ఎంతోమేలు చేకూర్చింది.

# తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బిడ్డకు తల్లిపాలు తాపించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటాడని గండి పాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య బోధకుడు వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సచివాలయం-3లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భవతులు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రతి తల్లి తన బిడ్డకు ఆరు నెలలపాటు పాలు తాపించాలన్నారు. తల్లిపాలు బిడ్డకు తాపడం వల్ల బిడ్డలో వ్యాధినిరోధకశక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటాడని తెలిపారు.

# తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రామదాసు కండ్రిగ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కనీసం ఆరు నెలలు పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలన్నారు. బిడ్డకు పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ వంటి రోగాలు రావు అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలను తప్పకుండా తాగించాలన్నారు, గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ పౌష్టికాహారం వలన తల్లులకు, బిడ్డలకు గర్భిణీలకు అందరికీ చాలా ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీలు రామ తులసమ్మ, కవిత, తనుజ, సౌజన్య, పద్మమ్మ, స్కూల్ టీచర్స్ సుబ్రమణ్యం, నారాయణ, ఏఎన్ఎం సుభాషిని, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానానికి చెందిన సాగు భూమి వేలంపాట



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండలో వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంకు పూర్తి హక్కు అనుభవము కలిగిన రేబాల గ్రామంలోని సర్వే నెం.21/2లో య 1.55 సెంట్లు, మూలుమూడి గ్రామంలోని సర్వే నెం.755లో య 1.50 సెంట్లు భూమిని 3 సంవత్సరముల కాలపరిమితికి సాగుబడి హక్కు పొందుటకు బహిరంగ వేలం సదరు దేవస్థానం వద్ద బుధవారం ఉదయం 11.00 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించగా రేబాల గ్రామం లోని సర్వే నెం 21/2లో య 1.55 సెంట్లు నకు సంవత్సరంకు రూ.49,500లు ఆదాయం వచ్చింది అని మూలుమూడి గ్రామం లోని సర్వే నెం 755లో య 1.50 సెంట్లు నకు సంవత్సరం నకు రూ 3300 లు ఆదాయం వచ్చింది అని ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి ఎమ్ సుధీర్ (ఇనిస్పెక్టర్ నెల్లూరు డివిజన్) తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులు, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేతలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- చేనేతలకు నేత బజార్ ఏర్పాటు చేయాలి
- సబ్సిడీతో రంగులు రసాయనాలు నూలు అందించాలి
- చేనేత వస్త్రాలపై జీఎస్టీని ఎత్తివేయాలి




**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** చేనేతలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ నేతన్నలకు నేత బజార్ ఏర్పాటు చేయాలని, సబ్సిడీతో రసాయనాలు అందించాలని, చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తివేయాలని పదవ చేనేత దినోత్సవం సందర్భంగా భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 10వ జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని గురువారం నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నుండి టౌన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఐక్య కార్యాచరణ నేతలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేనేత జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ కాసా శ్రీనివాసులు శాసనమండలి మాజీ సభ్యులు దాటి రాధయ్య దేవాంగ సంగం జిల్లా అధ్యక్షులు మన్యం సతీష్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేనేత దినోత్సవం ప్రకటించి చేనేత కులాల వారికి కూడా గుర్తింపు ఇచ్చినందుకు ఆ మహానుభావుడికి చేనేత జాతి ఎంతో రుణపడి ఉంటుంది. చేనేత వృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యల యందు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించి చేనేత జాతిని వృత్తిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. అందులో ముఖ్యమైన సమస్యలను వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యమైన సమస్యలు, కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు కేవలం 200 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత పరిశ్రమను దెబ్బతీసినది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాల మీద ముడిసరుకుల మీద జిఎస్టిని విధించి చేనేత పరిశ్రమకు జీఎస్టీ మరణ శాసనంగా తయారైనది అని ఇది చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు దానిని వెంటనే కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాల మీద ముడిసరకుల మీద జీఎస్టీని తొలగించాలి. కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును వెంటనే పునరుద్ధరించి మంచి నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని పూర్తిగా రద్దు చేసే విధంగా ప్రయత్నం చేయాలి. వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం అన్న ఆ జీఎస్టీని పునరుద్ధరించాలి సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం 11 రకాల చేనేత వస్త్రాలను హ్యాండ్లూమ్ మీదే తయారయ్యే విధంగా ప్రభుత్వం గట్టి నిర్ణయం చేయాలి. అలా కాకుండా పవర్లూమ్ వారు ఆ వస్త్రాలను తయారు చేస్తూ హ్యాండ్లూమ్ వస్త్రాలుగా కస్టమర్లకు అమ్ముతున్నారు ఈ విధంగా సుప్రీంకోర్టు ఉత్తర్వులు అధిగమించి అక్రమాలకు పాల్పడుతున్న వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నెల్లూరు జిల్లాలో 3500 మగ్గాలు మీద చేనేత వృత్తి కొనసాగుతున్నది మగ్గం మీద వస్త్రం తయారయ్యే, దానికి ముందు 8 రకాల ఉప వృత్తులు వారు చేస్తే గాని మగ్గం మీదకు నేత పని వస్తుంది, వారందరిని కూడా చేనేత కార్మికులుగా గుర్తించాలని జిల్లా సంఘం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేసాము అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని మా ఆశలు అడియాశలు అవుతున్నాయన్నారు. పై విషయాలన్నిటిని పరిగణలో తీసుకోవాలి అని, నెల్లూరు జిల్లాలో ఉండే 6,90 సెంట్లు ఆప్కో స్థలాన్ని చేనేత వర్గాల, కేటాయించి ఆ స్థలంలో నేత బజారు, కళ్యాణమండపం, చేనేతశాఖ ఆఫీసు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ విధంగా ఆ విధంగా తమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి న్యాయం జరుగుతుందని వారు ఆశ బావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్ చింతలపూడి పెంచలయ్య కొప్పర్తి హరినాథ్ గుత్తికొండ వెంకయ్య, ఏఐడబ్ల్యూఎఫ్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ శేషయ్య కైకాల సంఘం అధ్యక్షులు బడతల ప్రభాకర్ తాళ్ల నరసింహస్వామి పద్మశాలి యువసేన ప్రతినిధి మునగపాటి రమేష్ పమజల ప్రదీప్ పముజుల హరి గన్నె నాగేంద్ర చింత గింజల సుబ్రహ్మణ్యం అవ్వరు రామచంద్రయ్య మేడ మాధవ్ కవర్తపు ప్రసాద్ మాడ రాధయ్య ఎర్ర ధనుంజయ కన్నా బ్రహ్మయ్య చప్పారం మల్లికార్జున్త దితరులు పాల్గొన్నారు.

## స్త్రీకి మాతృత్వం గొప్పవరం




**జలదంకి, మేజర్‌న్యూస్ :** స్త్రీకి మాతృత్వం గొప్ప వరం లాంటిదని అన్నవరం ఎంపీ యూపీ స్కూల్ ప్రధా నోపాధ్యాయురాలు మాధవి పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సామూహిక సీమంతాల మహోత్సవం అట్టహాసంగా జరిగింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని సీమంతల విశేషతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ సంస్కార రూపం సీమంతోన్నయ నాఖ్యం కర్మచ తంత్రీన కరిష్యే. బలమైన సంతాన సంపదను ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ చేసే కార్యక్రమం సీమంతమని ఆమె ఇందుకు ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అన్ని కేంద్రాల్లో సామూహికంగా ఈ కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ పరిణామం అన్నారుఆడజన్మ అపురూపమైనదని ఇంకో ప్రాణినీ సృష్టించడానికి తన ప్రాణాలను ఫణంగా పెట్టి స్త్రీ మాతృదేవతగా మారుతుందని పేర్కొన్నారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండేందుకు సీమంతాలు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఉపాధ్యాయినీలు భార్గవి, సుప్రియలు పేర్కొన్నారు.ఆశా వర్కర్లు వట్టికాల మాలకొండమ్మ, దానం భువనేశ్వరిలు మాట్లాడుతూ సీమంతం తల్లి సౌభాగ్యాన్ని పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్ ను పెంచుతుందన్నారు. కడుపులో బిడ్డ ఆరోగ్య కరంగా ఎదగాలని సంకల్పంతో ఈ వేడుకలు చేస్తారన్నారు. గర్భిణీ శారీరకంగాను మానసికంగాను ఉల్లాసంగా ఉండాలని ఆశిస్తూ సీమంతం నిర్వహిస్తారని పేర్కొన్నారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్త రాజేశ్వరి గర్భవతులకు చలివిడి పిండి, స్వీట్లు, పూలు, పండ్లు, గాజులు, జాకెట్టు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని తల్లులు కిషోరీ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులైన మాకు న్యాయం చేయండి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గిరిజనులైన మాకు న్యాయం చేయాలని పంచేడు ఎన్ ఎస్ ఆర్ గిరిజన వాసులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని కోరారు. బుధవారం ఆ కాలనీలో మీడియా సమావేశం నిర్వహిస్తూ పోలీసులు కొట్టిన మీడియా చూపిస్తూ ఆ అవమానం తట్టుకోలేక గడ్డి మందు తాగినట్లు మావిళ్ళ నాగయ్య ఆరోపించారు. మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా దానికి బాధ్యత తెలుగుదేశం పార్టీ నాయకుడు సురా శ్రీనివాసులురెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. రాజకీయ నాయకుల మాటలు విని పోలీసులు మాకు అన్యాయం గ్రామస్తులు కుటుంబ సభ్యులు, పోలీసులువిచక్షణ రహితంగా కొట్టారని అవమానం తట్టుకోలేక గిరిజన మాజీ సర్పంచ్ మావిళ్ళ నాగయ్య ఆత్మహత్యాయత్నం చేశారని ఆ గ్రామ మహిళలు తెలిపారు. పంచేడు గ్రామంలో గిరిజనుడు ఆత్మహత్యాయత్నానికి కారణం పోరా శ్రీనివాసరెడ్డిని బాధితులు ఆందోళన చెందుతున్నారు. గిరిజనుడైన మావిళ్ళ నాగయ్యను పోలీస్ స్టేషన్లో పెట్టి టిడిపి నాయకుడు సురా శ్రీనివాస్‌రెడ్డి కొట్టించారని ఆరోపించారు. పోలీసులు కొట్టారని అవమానం తట్టుకోలేక ఆత్మహత్య యత్నం పాల్పడ్డాడని సభ్యులు తెలిపారు. మా గ్రామంలో ఏ సమస్య వచ్చినా దానికి బాధ్యత వహించాలన్నారు. గిరిజనులపై కక్ష సాధింపు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మా నాన్న కు ఏమైనా జరిగితే సురా శ్రీనివాసులురెడ్డి ఇంటి ముందు మేము కూడా గడ్డి మందు తాగుతామంటున్నా బాధిత కుటుంబ సభ్యులు. మా గిరిజనులకు న్యాయం చేయాలని కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని జిల్లా ఎస్పీని, జిల్లా కలెక్టర్‌ను గిరిజనులు కోరుకుంటున్నారు.

## వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వైకుంటపురం 30 ఎనిమిదో వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు రిటైర్డ్ ఉద్యోగి అయిన భీమవరపు వెంకయ్య కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తో పాటు 38వ వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పురిటి బిడ్డకు తల్లిపాలు సురక్షితం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు క్రమం తప్పకుండా తల్లిపాలు అందిస్తే ఆ బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని మినగల్లు గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత అన్నారు. బుధవారం మినగల్లు గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ ఉమా ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను బాలింతలకు గర్భవతులకు తెలియజేశారు. సూపర్వైజర్ ఉమా మాట్లాడుతూ.. పురిటి బిడ్డకు తల్లిపాలు అందిస్తే ఆరోగ్యంగా ఉండటంతోపాటు శరీరంలో అన్ని భాగాలకు మంచి రక్త ప్రసరణ జరిగి అవయవాలన్నీ బాగా పనిచేస్తాయని, బిడ్డ మెదడు అభివృద్ధి చెంది తెలివిగా ఉంటారని తెలిపారు. అనంతరం పోచకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగనవాడి కార్యకర్తలు శ్రీదేవి, పెంచలమ్మ, మణెమ్మ, మస్తానమ్మ, యశోద, తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్‌రెడ్డి, బొర్రు రాము, శశిధర్ రెడ్డి, అల్లం నారయ్య, నరేష్, తులసి సురేష్, బాలింతలు, గర్భవతులు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డిపల్లిలో ఉచిత వైద్యశిబిరం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామంలో అత్యున్నత న్యాయస్థానాలు ఆదేశాలు, జిల్లా లీగల్ సెల్ ఆథారటీ సూచన వే రకు ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి జే. అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకల్పన రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాధుల పట్ల' ప్రజలు అవగాహన పెంచుకొని సకాలంలో వైద్యసేవలు జీవితకాలాన్ని పెంచుకోవాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. రోగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను వారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, న్యాయవాదులు సందిరెడ్డి రామారావు, మస్తాన్, సీహెచ్ వో శివకుమారి. ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్యనాయుడు నెల్లూరు పర్యటన ఖరారు



- ఆగస్టు 8న నెల్లూరు రానున్న పూర్వ ఉపరాష్ట్రపతి
- ఆగస్టు 10న విజయవాడ పయనం, ఆగస్టు 14న తిరిగి రాక

**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నెల్లూరు పర్యటన ఖరారైనట్లు పూర్వ ఉప రాష్ట్ర పతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పర్యాయం రెండుసార్లు నెల్లూరులో పర్యటించనున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం సహా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆగస్టు 8 గురువారం విమాన మార్గంలో తిరుపతి, అక్కడ నుంచి రైలు మార్గంలో పూర్వ ఉపరాష్ట్రపతి నెల్లూరు చేరుకుంటారు. ఆగస్టు 9 శుక్రవారం నాడు గూడూరులోని డి.ఆర్.డబ్ల్యూ. కాలేజ్‌లో ఏ.శ్యామ్ సుందర్ రెడ్డి, డా. సి.రాధాకృష్ణ రెడ్డి విగ్రహాలను ఆవిష్కరించటంతో పాటు, డా.సి.ఆర్.రెడ్డి గారి జీవన ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఆగస్టు 10 శనివారం నాడు నెల్లూరు స్వర్ణభారత్ ట్రస్ట్ అడ్మిన్ బ్లాక్ పూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం రైలు మార్గంలో చీరాల బయలుదేరి వెళతారు. చీరాల, గుంటూరు, విజయవాడల్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పాల్గొని ఆగస్టు 14 బుధవారం నాడు రైలు మార్గంలో తిరిగి నెల్లూరు చేరుకుంటారు. ఆగస్టు 15 గురువారం నాడు అక్షర విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారు. ఆగస్టు 16 శుక్రవారం నాడు నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగే శ్రీ పోలూరి హనుమజ్జానకీ రామశర్మ గారి శతజయంతి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఆగస్టు 17 శనివారం నాడు భారతదేశ గౌరవ ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ తో కలిసి స్వర్ణభారత్ ట్రస్ట్ 23 ఏళ్ళ సేవా ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ పూర్తి చేసుకుని ఆగస్టు 19న హైదరాబాద్ బయలుదేరి వెళ్ళనున్నారు.

# ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని గాంధీ బొమ్మ కూడలి వద్ద ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలోనే వ్యవసాయ రంగం తరువాత రెండవ అతి పెద్దది చేనేత రంగం ఈ చేనేత రంగంలో చేనేత కార్మికులు ప్రభుత్వ నిర్వాహకంగా భృతిని కోల్పోతున్నారు. చేనేతపై విధించిన జీఎస్టీ వలన నూలుపై 5 శాతం, రంగులు రసాయనాలు జారిపై 12శాతం, మగ్గంపై నేసిన చీర పై 5 శాతం మొత్తం 23 శాతం జీఎస్టీని విధించడం వలన చేనేత కార్మికుల అప్పులు పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అనేకమంది చేనేత కార్మిక సంఘం నాయకులు, చేనేత కార్మికులు, వివిధ సంఘ నాయకులు ఉద్యమాలు చేసి చేనేత వస్త్ర ఉత్పత్తులపై 1985 సంవత్సరంలో 11 రకాల రిజర్వేషన్ చట్టాలను తేవడం జరిగింది తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకొని న్యాయం చేస్తారని ఆశిస్తూ ఈ క్రింద డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. నెల్లూరులోని గాంధీనగర్‌లో ఉన్న 6.90 సెంట్లు ఆపొడి భూమిని అన్యాక్రాంతి కాకుండా చూడాలని, రాష్ట్రంలోనే చేనేత సహకార సంఘాలకు పాలకవర్గాలకు ఎన్నికలను నిర్వహించాలని, చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, చేనేత పై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని, చేనేత వస్త్ర ఉత్పత్తులపై ప్రభుత్వ మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, 11 రకాల చేనేత




వస్త్ర ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టంని కఠినంగా అమలు చేయాలని, జోలు శాఖ నుంచి విడదీసి చేనేత పరిశ్రమలు కాపాడాలని, చేనేత కార్మికులకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని, ముద్రలోన్ ద్వారా ప్రతి కుటుంబానికి సబ్సిడీ ఇవ్వాలని, చేనేత కుటుంబాలకు కరెంటు 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ కార్మిక అధ్యక్షుడు పముజుల హరి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు కెవి శేషయ్య చేనేత కార్మిక సంఘ జిల్లా కోశాధికారి పి.నారాయణ చేనేత కార్మిక సంఘ జిల్లా కమిటీ సభ్యుడు పి చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యుడు రవీంద్ర ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో ప్రపంచ తల్లిపాలు వార్షికోత్సవం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రపంచ తల్లిపాలా వారోత్సవాల గురించి జిల్లా స్థాయిలో అవగాహనా తీసుకు రావడం కోసము జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ డిఎంహెచ్ఓ, ఐసిడిఎస్ పీడీ ఆధ్వర్యంలో అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో 2కే ర్యాలీని బుధవారం విఆర్‌సి గ్రౌండ్ నుండి ప్రారంభమై గాంధీ బొమ్మ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, జేసీ ఇన్‌చార్జ్ సూర్యతేజ తల్లిపాలా ప్రాముఖ్యత గురించి "తల్లి పాలివ్వడాన్ని మెరుగు పరిచే ప్రయత్నాలను బలోపేతం చేయడానికి, ప్రతి ఏడాది ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా "అంతరాలు లేకుండా అందరికీ తల్లిపాల మద్దతు" అనే థీమ్‌తో ఈ సంవత్సరం నిర్వహిస్తున్నాము అని తెలియజేసారు జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ మరియు సాధికారిత అధికారిణి హేన సుజన్ మాట్లాడుతూ.. ఆగస్టు 1నుండి 6 వరకు గ్రామ, మండల, ప్రాజెక్ట్ స్థాయిలో తల్లిపాలా వారోత్సవాలా కార్యక్రమాన్ని నిర్వహించి ఈ రోజు జిల్లా స్థాయిలో అన్ని శాఖలా సమన్వయంతో విఆర్‌సి నుండి గాంధీ బొమ్మ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. పుట్టిన ఒక గంటలోపు తల్లిపాలను అందించడం, మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం, రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడంతో పాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఇన్‌ఫెక్షన్లు, పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి, పిల్లలలో మెదడు అభివృద్ధిని పెంచడానికి ఏడాది వయస్సు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని,ప్రపంచ తల్లిపాల వారోత్సవర్యాలీ కార్యక్రమలో హేన సుజన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య ఆర్డీవో మాలోలా, ఎస్ఎస్ ఏపిఓ ఉషారాణి మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, మునిసిపల్ అడిషనల్ కమీషనర్ శర్మదా 12 ప్రాజెక్ట్స్ సిడిపిఓలు సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన టిడిపి నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల తహసిల్దారుగా డి శ్రీరామకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ మేరకు ఏఎస్పేట మండలంలోని టిడిపి నేతలు పెద్దబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి కుప్పురుపాడు టీడీపీ నాయకులు సురేష్ కుమార్ తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు తాహసిల్దార్ శ్రీరామకృష్ణకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లోని పలు విషయాలపై చర్చించారు. అలాగే బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చెంచులు రెడ్డి తహసీల్దార్ శ్రీరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించారు.

## దువ్వురు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ నాల్గవ మైలు సెంటర్ అశోక్ నగర్ చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఇటీవల కాలం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి దువ్వూరు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి కుమారుడు దువ్వూరు సుజిత్ కుమార్‌రెడ్డి పరామర్శించి ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, అన్నివిధాల అండగా ఉంటానని సుజిత్ కుమార్ రెడ్డికి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు భరోసా ఇచ్చారు. మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, స్థానిక వైసీపీ నాయకులు యనమల హరి యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, పి.కోటేశ్వరరెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకుర్తి రవికుమార్, ఎన్ శ్రీధర్, యండి ఇక్బాల్, సిహెచ్ సూరిబాబు, శశి, మార్కెట్ శ్రీను తదితరులు ఉన్నారు.

## రాపూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గోసు రాఘువరెడ్డి 17వ వర్ధంతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలోని లింగంపల్లిలో రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోసు రాఘవ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్ర పట్టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గొసు రాఘవరెడ్డి మునుసబ్‌గా, సర్పంచ్‌గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిటిసి సభ్యులుగా ఎంతో అభివృద్ధి చేసారని, అలాగే రావుల అంకయ్య గౌడ్ కూడా ఎంతో అభివృద్ధి చేసారని వారందరినీ మరిచి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆయన తండ్రి విగ్రహాలు ఎక్కడపడితే అక్కడ పెట్టుకున్నారన్నారు. గ్రావెల్, తెల్లరాయి, ఇసుకలలో వందల కోట్లు అక్రమంగా దోచుకున్నారని అన్నారు. మండలంలోని పనికి పోతే గాని పూట గడవని కూలీలు పొట్టకొట్టారని అవేదన వ్యక్తం చేశారు.. గోసు రాఘవరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు పొదలకూరుకు నిమ్మకాయల యార్డు తెచ్చారని గుర్తుచేశారు.

# యువ ఆదర్శ రైతు 'హర్ష'

- బీటెక్ పూర్తి చేసి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు
- పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగాన్ని వదిలి నాగలి పట్టిన యువరైతు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** సాధారణ గిరిజన కుటుంబంలో పుట్టిన యువకుడు జిల్లా స్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేపట్టి ఆదర్శ రైతుగా నిలచి పలువు రైతులకు ఆదర్శంగా నిలిచాడు. మండలంలోని పటేల్ నగర్ గిరిజన కాలనీకి చెందిన వేటగిరి హర్ష బీటెక్ వరకు చదివి పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగాలుని సంపాదించాడు. అయితే తాత



ముత్తాతల నుంచి వస్తున్న వ్యవసాయాన్ని బ్రతికించాలని రైతులకు తోడ్పడు అందించాలన్న మంచి ఆలోచనతో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగాన్ని వదిలి నాగలి పెట్టాడు తమకున్న 5 ఎకరాల పొలంలో సివిఆర్ మెథడ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం చేపట్టి ఆదర్శ రైతుగా నిలిచాడు ఇటీవల కాలంలో జిల్లా రాష్ట్రస్థాయిలోని పలు శాఖల అధికారులు హర్షాను అభినందించి మరింత ముందుకు సాగాలని భుజం తట్టారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న నేటి తరం ఆలోచనలకు భిన్నంగా హర్ష రైతే రాజుగా భావించి రైతు లేనిదే ఆకలి తీరదని గ్రహించి రైతుగా ఎదిగాడు అంతేకాకుండా కేవలం ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఒరిసాగును పండించి అతి తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ లాభాలను గడిస్తూ అందరి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# ప్రాణ భయం అంటూ జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి
- సామాజిక బస్సుయాత్ర చేసే అర్హత జగన్‌కు లేదు
- అధికారం కోల్పోయిన రెండు నెలలకే జగన్ ప్యాంటు తడుపుకుంటున్నాడు..
- వైసీపీ ప్రభుత్వంలో దళితులపై రోజుకోచోట దాడి జరిగినా.. జగన్ పట్టించుకోలేదు..



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వైసిపి అధికారంలో ఉన్న సమయంలో.. ఎంతోమంది దళితులని పొట్టన పెట్టుకున్న జగన్మోహన్‌రెడ్డి.. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రాణభయంతో ప్యాంటు తడుపుకుంటున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. వైసీపీ కార్యకర్తలే ఆయన పైకి తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు. నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి బయట తిరగడం కంటే.. చంచల్ గూడా జైల్లో ఉండడమే బెటర్ అంటూ కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో జరిగిన నేరాలలో 65శాతం అత్యాచారాలే ఉన్నాయని, వాటిల్లో దళితులపై జరిగిన దారుణాలే ఎక్కువ అంటూ కోటంరెడ్డి మండిపడ్డారు.. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ని పిచ్చివాడిగా చిత్రీకరించి వైసీపీ నేతలు హత్య చేశారంటూ ఆయన వ్యాఖ్యానించారు. దళిత యువకుడ్ని హత్య చేసి డోర్ డెలివరీ పంపించిన ఎమ్మెల్సీ అనంత బాబుపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దళిత మహిళను అత్యాచారం చేస్తే.. నిందితులను కూడా అరెస్టు చేయలేని అసమర్ధ వ్యక్తిగా జగన్ నిలిచిపోయారని ధ్వజమెత్తారు. చిన్నాన్న హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు ఢిల్లీకి వెళ్లిన జగన్.. ఒక్క రోజైనా రాష్ట్ర ప్రయోజనాల గురించి చర్చించారా అంటూ ప్రశ్నించారు.. ప్రతిభా భారతి, బాలయోగి వంటి దళితులను దేశం గౌరవించే అత్యుత్తమ పదవికి సిఫారసు చేసిన ఘనత చంద్రబాబుదని కోటంరెడ్డి కొనియాడారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టిస్తే.. దళితుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అంటూ ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, మొయుదిన్, జాకీర్, ఆకుల హనుమంతు రావ్, వైవి గురు, వినుకుల సుధాకర్ రాజు, మహేష్, రబ్బానీ టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో తీరిన స్మశానవాటిక సమస్య



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కరెంటు పోతే చీకట్లో ముగ్గుతున్న కోవూరు బీసీ హాస్టల్ విద్యార్థినులకు ఇన్వేటర్ సమస్య కావచ్చు. పాతికేళ్లుగా ఆర్ టి సి బస్సు హారను మోగని వవ్వేరు వాసులకు బస్సు సౌకర్యం కావచ్చు. సమస్య

- ఎమ్మెల్యే స్పందనతో హర్షం వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులు

ఏదైనా సరే తన దృష్టికి వచ్చిందంటే పరిష్కారం కావలసిందే.. మాటలతో మభ్య పెట్టడం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి చేత కాదు. మొన్నకు మొన్న పెన్షన్ల పంపిణి సందర్భంగా కోవూరు మండలం గుమ్మళ్ళదిబ్బ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి అడవిని తలపిస్తున్న హిందూ స్మశాన వాటిక దుస్థితి జనసేన నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తెచ్చారు. సరిగ్గా వారం తిరిగే లోపు గుమ్మళ్ళదిబ్బ గ్రామానికి జేసీబి పంపి చిట్టడివిలా వున్న స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టి ముళ్ళ పగలను తొలగించి శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందన పట్ల కోవూరు మండల జనసేన నాయకులు షేక్ అల్తాఫ్, మురహరి, ప్రదీప్, పరిటాల వెంకటేష్, తలపల శ్రీనివాసులు, గౌరబత్తిన శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా జామాయిల్ తరలిస్తున్న లారీ స్వాధీనం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొండాయపాలెం రెవిన్యూ సర్వ రాబాద్ గ్రామ సమీపంలో ప్రభుత్వ భూముల్లో సాగుచేసిన జామాయిల్‌ను అక్రమంగా నరికి తరలిస్తున్న లారీని బుధవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు వివరాల మేరకు కొండాయపాలెం న్యూ పరిధిలోని 1284 సర్వే నెంబర్లు గల ఎకరా ప్రభుత్వ భూమిలో కొందరు జామాయిల్ సాగు చేపట్టారు ఆ జామాయిల్‌ను నరికి గుట్టు చప్పుడు కాకుండా లారీలో తరలిస్తుంటే గ్రామస్తుల కొందరు వీఆర్వో వెంకట కు సమాచారం అందించారుఆయన పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని జామాయిల్ తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మండలంలోని తిరుమలాపురం గ్రామ సమీపంలో రైతులు అగ్రిగోల్డ్‌కు సంబంధించిన క్రమంగా జామాయిల్ నరికి తరలిస్తున్నారని గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ కర్నాట ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి విచారణ జరుపుతున్నారు.

## పంటల సాగులో దిట్ట ఆ రైతు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామానికి రైతు దేవసాని శ్రీనివాసులరెడ్డి ఆధునిక పద్ధతులతో పంటల సాగు చేసి పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. తనకున్న మూడెకరాలతోపాటు ఇతర రైతుల వద్ద పొలం కౌలు తీసుకొని పసుపు, వరి, వేరుశనగ, సజ్జ పంటలు సాగు చేస్తాడు. పంటల సాగులో రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించి సేంద్రీయ వ్యవసాయ పద్దతులను ఉపయోగించి ఇతర రైతుల కంటే అధిక దిగుబడులు సాధించి లాభాలు గడిస్తున్నాడు.

## ఏఎస్ పేట తహసీల్దార్‌గా శ్రీరామకృష్ణ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల తహసిల్దారుగా డి.శ్రీ రామకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ.. తాను పల్నాడు జిల్లా మాచవరం మండలం తాహసిల్దార్‌గా పని చేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లా ఏఎస్ పేట మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలను రెవెన్యూ పరమైన సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఏఎస్ పేట తహసిల్దార్‌గా వచ్చిన శ్రీరామకృష్ణను తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్లు, టీడీ సతీష్, ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య, వీఆర్వోలు మీరావలి, రాఘవులు, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ విశ్వ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల తహసీల్దారుగా ఎం.సుభద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దారు నెహ్రూబాబు బదిలీ కాగా ఉన్నతాధికారులు సుభ్రదను నియమించడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.